నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
జోగులాంబ గద్వాల
మంగళవారం 31 అక్టోబర్ 2023
TUESDAY , OCTOBER 31, 2023
JOGULAMBA GADWAL
పేజీలు : 12
PAGES



గద్వాల మండలం చెనుగోనిపల్లిలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

# మీ ఓటు రైతుబంధుకా? రాబంధులకా?

వివరాలు 8లో..

- కాంగ్రెస్ వస్తే సంక్షోభం, అంధకారం
- నిరంతరం ఉచిత కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ..
- కాంగ్రెసోళ్లు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మొద్దు..
- గద్వాల అభివృద్ధి కోసం మరోసారి బీఆర్ఎస్‌ను ఆదరించాలి
- కరెంటు కష్టాలతో కర్ణాటక కటకట
- గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి
- కొత్తపల్లి, చెనుగోనిపల్లి, కేటీదొడ్డిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- కేటీదొడ్డిలో రోడ్‌షో.. భారీగా హాజరైన ప్రజలు
- నందిన్నెకు చెందిన 300మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక

# పార్టీ బీమా.. ఎంతో ధీమా

వివరాలు IVలో..

- కార్యకర్తలకు అండగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ
- సభ్యత్వం పొందిన ప్రతిఒక్కరికీ పథకం వర్తింపు
- పార్టీపై నమ్మకంతో సైనికుల్లా పనిచేస్తున్న కార్యకర్తలు
- జిల్లా వ్యాప్తంగా 43 కుటుంబాలకు నగదు అందజేత
- బాధిత కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న పథకం
- సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామంటున్న లబ్ధిదారులు



బాధిత కుటుంబానికి పార్టీ బీమా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల (ఫైల్)

సాధారణంగా ఏ రాజకీయ పార్టీ అయినా కార్యకర్తలను ఓటు యంత్రాలుగా భావిస్తాయి. ప్రమాదవశాత్తు మరణిస్తే కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎలాంటి ఆస్కారం ఉండదు. ఈక్రమంలో సీఎం కేసీఆర్ పార్టీని నమ్ముకొని పనిచేసే కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబాలను ఆదుకోవాలనే సదుద్దేశంతో పార్టీ బీమాను ప్రవేశపెట్టారు. దీంతో బీఆర్ఎస్ సభ్యత్వం పొందిన కార్యకర్త ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి పార్టీ తరపున రూ.2లక్షలు అందజేస్తుంది. కార్యకర్తల గురించి ఆలోచించి బీమా ఇవ్వాలనే ఆలోచన చేసిన ఏకైక పార్టీ గులాబీ పార్టీ. కాగా జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 43 కుటుంబాలకు లబ్ధి చేకూరింది.

- గద్వాల, అక్టోబర్ 30

వీసీలో పాల్గొన్న కలెక్టర్ క్రాంతి, ఎస్పీ రితిరాజ్




## ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

- సీ-విజిల్ యాప్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- నామినేషన్ స్వీకరణలో సమయపాలన తప్పనిసరి
- గుర్తుల కేటాయింపులో అప్రమత్తంగా ఉండాలి
- ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలి
- ఈవీఎంల తరలింపులో భద్రత పాటించాలి
- వీసీలో రాష్ట్ర ఎన్నికల అధికారి నితేష్ వ్యాస్
- నిఘా కేంద్రాలను ప్రతిరోజూ సందర్శించాలి : కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన నిఘా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రితిరాజ్

వివరాలు 8లో..

# కారు.. జోరు

## గులాబీ గూటికి ప్రతిపక్ష నేతల క్యూ

వివరాలు 4లో..

- వరుసగా కారెక్కుతున్న నేతలు
- మొన్న రావుల.. నిన్న నాగం.. చంద్రశేఖర్, ఎర్రశేఖర్
- చల్లారని అసమ్మతి సెగలు
- మహబూబ్‌నగర్‌లో డీసీసీ కార్యాలయంపై దాడి
- ఉమ్మడి జిల్లాలో పొలిటికల్ హీట్
- బీఆర్ఎస్‌కు మరింత అనుకూలంగా సమీకరణలు

ఉమ్మడి పాలమూరు జిల్లాలో కారు జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్నది. ఇప్పటికే బీఆర్ఎస్ గూటికి చేరేందుకు వివిధ పార్టీల నేతలు క్యూ కడుతున్నారు. దీంతో కాంగ్రెస్‌లో హస్త రేఖలు చెదురుతుండగా.. కమలంలో కల్లోలం మొదలైంది.. టీడీపీ దుకాణం పూర్తిగా మూతబడింది.. వరుసగా కారెక్కుతున్న నేతలతో గులాబీ పార్టీ గుబాళిస్తుండగా.. ప్రతిపక్ష పార్టీలు ఖాళీ అవుతున్నాయి. మొన్న రావుల చంద్రశేఖర్ రెడ్డి.. నిన్న నాగం జనార్దన్‌రెడ్డి, పీ.చంద్రశేఖర్, ఎర్రశేఖర్ బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో టికెట్ల కేటాయింపులో పార్టీని నమ్ముకొని ఉన్న వారిని కాదని.. కొత్తగా వచ్చిన ప్యారాచూట్ నేతలకు టికెట్లు కేటాయించడంతో అసమ్మతి భగ్గుమన్నది. దీంతో టీపీసీసీ చీఫ్ రేవంత్ తీరును వ్యతిరేకిస్తూ పలువురు బయటకు వచ్చారు. మరికొందరు వారి వారి అనుచరవర్గాలతో సమావేశాలు నిర్వహించుకొని భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం పాలమూరు డీసీసీ కార్యాలయంపై దాడి జరిగింది. దేవరకద్ర సీటు ప్రదీప్‌గౌడ్‌కు కేటాయించకపోవడంతో అతడి అనుచరుల్లో ఆక్రోశం కట్టలు తెంచుకున్నది. ఇలా ఉమ్మడి జిల్లాలో పొలిటికల్ హీట్ పెరగగా.. బీఆర్ఎస్‌కు మరింత అనుకూలంగా సమీకరణాలు మారుతున్నాయి.

– మహబూబ్‌నగర్, అక్టోబర్ 30
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)



- చెదురుతున్న 'హస్త'రేఖలు
- కమలంలో మొదలైన కల్లోలం
- మూతబడిన టీడీపీ దుకాణం